## ఆ తీయటి గొంతు పదేపదే వినాలనుంది అతనికి... ఆమెను తాకాలని వుంది... అయితే ఆ క్షణం దగ్గిరయినప్పుడు ఏం చేసాడతను...!?



# చేజారని ఆ క్షణం...

కె. రఘుపతి

ఎండ వేడిమి తట్టుకోవడం చాలా కష్టంగా వుంది. వొళ్ళంతా కొలిమిలో వుంచినట్టు అయింది. స్నానం చేస్తేగానీ కొంత వుపశమనం కలగదు. శైలజ వాకిలి తలుపు వేసి టవల్ తీసుకుని బాత్రూంకి వెళ్ళింది. వొంటిమీద రెండు, మూడు చెంబుల నీళ్ళు పోసుకున్నాక ఎంతో హాయిగా అన్పించింది. ముఖానికీ, వొంటికి సబ్బు రాసుకుంటూ అటూ, ఇటూ కదుల్తూ కూనిరాగం తీస్తోంది. ఆ పూట ఎంతో నింపాదిగా ఓ అయిదు నిముషాల పాటు స్నానం చేసింది. టవల్ వొంటికి చుట్టుకుని తలుపు తీసుకుని వచ్చింది గానీ ఎందుకో అనీజీగా ఫీలయింది. ఎవరైనా గమనించారేమోననే అనుమానం మనసులో పీకుతోంది.

ఆమె చాలా అందంగా వుంటుంది. విశాలంగా వుండే ఆ కళ్ళలో వింతైన ఆకర్షణ, పొందికగా వున్న అవయవాల్తో పోత పోసిన పుత్తడి బొమ్మలా వుంటుంది.

బాత్రూం నుండి వచ్చిన శైలజ బట్టలు మార్చుకుని హాల్లో నిల్చుని జడ వేసుకుంటుండగా,

''ఏమండీ'' ఎవరో పిలిస్తే తల తిప్పి చూసింది.

''ఏమిటి'' అడిగింది.

జవాబివ్వకుండా కళ్ళప్పగించి చూస్తున్న ఆ కుర్రాడిని చురచురా చూసి ''ఏమిటి'' అడిగింది.

తేరుకుని ఆమె నుండి చూపులు మరలుస్తూ, ''ఆ ఏంలేదు. పుస్తకాలు మార్చి కొత్త పుస్తకాలు తీసుకుంటారేమోనని'' నసిగాడు.

''సరే'' వాకిట్లోకి వచ్చి మొబైల్ లైబ్రరీలో తను చదవని బుక్స్ తీసుకుని ఇంట్లో వున్నవి వాపసిచ్చింది.

''మళ్ళీ ఎప్పుడు రమ్మంటారు'' కళ్ళని అదోలా కదిలించి అడిగాడు.

శైలజకి ఆ కుర్రాడి ప్రవర్తన నచ్చలేదు. ముఖంమీదే అడిగేయాలంటే, అదీ రోడ్డుపై సంస్కారం అడ్డొచ్చింది.

''నాలుగు రోజులు తర్వాత'' అంది లోపలకొచ్చి.

అతను వెళ్ళిపోయాడు. శైలజ పుస్తకాలు టేబుల్ మీద పడేసింది. ఎందుకో ఆమెలో ఇంకా అనీజీనెస్ తగ్గలేదు. తను సబ్బు రాసుకున్నప్పుడో, చేతులు కదిలించి నీళ్ళు పోసుకున్నప్పుడో ఎవరో... ఎవరో చూసారు. నిజంగా తనే బుద్ధి తక్కువ పని చేసిందా! అర్థం పర్థం లేని ఆలోచనల్తో బుర్ర వేడెక్కింది. పుస్తకం పట్టుకుని, ఫాను వేసుకుని, పడుకుని చదవసాగింది. ఇంట్రస్ట్‌గా వుండటం వల్ల అంతకు ముందున్న గజిబిజితనం కూడా మరచిపోయింది.

"శైలూ" చెవి దగ్గర పిలిచేసరికి ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది.

"ఎవరూ" అని.

"నేనేనోయ్!"

"అపుడే వచ్చారా?" స్థానభ్రంశమైన పైట సరిచేసుకుని అంది లేవటానికి ప్రయత్నిస్తూ.

"అపుడే ఏమిటి? నేను వచ్చి అరగంటైంది. నువ్వు మంచి నిద్రలో వున్నావు డిస్టర్బ్ చేయటమెందుకని" అన్నాడు శ్రీకాంత్.

"మరేం చేశారు?"

"నిద్రాముద్రితమైన నీ సౌందర్యాన్ని చూస్తూ ఈ ఎత్తయిన గుండెలపై తలాన్ని పడుకుని..."

"ఆ..." అంది ఆశ్చర్యంగా!

అతను కిలకిలా నవ్వి ఆమె జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి కదిలిస్తూ "అయినా ఏమిటి తలుపు వేసుకోలేదు" అన్నాడు.

"ఏమండీ! తలుపు కూడా వేసుకోలేదా?" ఆశ్చర్యంగా అని నొక్కి ఉరుటున లేచి చూసింది. తన చీర మోకాళ్ళు దాటింది. జాకెట్ వేపు చూసుకుంది. రెండు హుక్స్ లేవు. ఏడుపు ముంచుకొచ్చింది. ఏం జరిగినా తెలుసుకోలేనంత గాఢ నిద్ర పోయిందా తను?

"ఏమండీ..."

"ఏమిటి?"

"ఈ సాయంత్రం పూట మీరెందుకు నన్ను లేపలేదు" ఆమెలో మళ్ళీ ఏదో సందడి.

శ్రీకాంత్ నవ్వుతూ, "నువ్వు మరీ వూహించుకుని తబ్బిబ్బు కాకు. నేను నీ కౌగిట్లో పడుకుని కాస్త అలసట తీర్చుకున్నానంతే" అన్నాడు.

ఆమె కుదుట పడి మంచం దిగి వెళ్ళబోతూ "కాఫీ చేస్తాను" అంది.

అతను చేయి పట్టుకుని ఆపి దగ్గిరికి లాక్కుని కూర్చోపెడ్తూ ఆమె ఎదపై తలాన్ని, "ఇలా హత్తుకుని వుంటే చాలా బావుంటుంది." అన్నాడు.

"అబ్బ ఆశ" కదిలించుకోబోతే అతను ఆ ముఖాన్ని తన వేపు తిప్పుకుని ఆమె కళ్ళలోకి చూసి పెదాలపై సుతారంగా ముద్దు పెట్టుకుని,

"మనసులో భావాలు ఎంత తీవ్రంగా వున్నా ప్రకటించటంలో మృదుత్వముంటే నీకు బావుంటుంది కదూ" అన్నాడు.

శైలజ నవ్వి క్రాపు సవరించి అతడిని విడిపించుకుని వెళ్ళిపోయింది.

ooooo

ఆ రోజు సోమవారం లైబ్రరీకి సెలవు. అంతకు ముందు రోజు సెకండ్ షో సినిమా చూసాడేమో బద్ధకంగా పడుకున్నాడు విక్రమ్. అతడి మనసులో రాత్రి సినిమాలో హీరో హీరోయిన్ల శృంగార దృశ్యాలు, క్లోజప్ షాట్‌లో రెచ్చగొట్టే విధంగా వాంప్ డాన్స్ భంగిమలు, ఒకర్నొకరు అల్లుకుపోయి పాముల్లా మెలికలు తిరగటం, వర్షసీనులో తడిసిన తెల్లచీరలో కన్పించే కొత్త నాయిక అంద చందాలు, హొయలు అవయవ సౌష్ఠవం అతడిలో ఏదో సందడిని కలగచేస్తున్నాయి. పుస్తకాల్లో, కథల్లో పదిమంది చెప్పుకునే మత్తెక్కించే సన్నివేశం తన కంటబడింది.

రోజులానే మొబైల్ వ్యాను తీసుకుని వెళ్ళాడు. సుపరిచితమైన ఇంటి ముందాగి గేటు తీసుకుని వెళ్ళి తలుపు చప్పుడు చేస్తే తెరుచుకున్నాయి. హాల్లోకి వెళ్తే ఏదో కూనిరాగం విన్పించి, ఆ శబ్దం వింటూ పెరట్లోకి వెళ్ళాడు. అక్కడ బాత్రూంలో నీళ్ళు జారుతున్న చప్పుడు. తలుపు సందులోంచి చూసాడు.

నరాలను కుదిపి వేసే కళ్ళు నిలిచిపోయే సుందర వుత్తేజకరమైన దృశ్యం.

నవ యవ్వన సంపదను, అద్భుత సౌందర్యాన్ని పోతపోసుకున్న ఆమె.

ఆమె చేత్తో సబ్బు ముఖానికి, వొంటికి, కాళ్ళకి, నడుముకి, స్తనాలకి రాసుకుంటోంది. ఆ చేతులు మెల్లగా కదులుతున్నప్పుడు వొంపులు తిరుగుతోన్న శరీర లావణ్యం అద్భుతంగా వుంది. వొంటిమీద నిలిచిన నీళ్ళు ముత్యాల్లా మెరుస్తున్నాయి. తాను ఆ ముత్యమైనా బావుండును. చాలాసేపు అలాగే నిల్చుని చూడాలన్పించినా గబగబా వచ్చేసాడు.

ఆ క్షణం నుంచీ ఆ రోజు ఆమె రూపం తన కళ్ళలో నిలిచిపోవటమే కాదు. తనను వుక్కిరిబిక్కిరి చేసి విస్మితుడిని చేసి ఏదో చేయాలనే భావం బలంగా నాటుకునేలా చూసింది. ఇపుడు కూడా ఆమె తనని నవ్విస్తున్నట్టుగా, కవ్విస్తున్నట్టుగా వుంది. అవకాశం దొరకాలి. కాదు కల్పించుకుని వెళ్ళి ఆమెలో, ఆమె పరిష్వంగంలో ఎన్నో సుఖాలను వెతుక్కోవాలి.

ooooo

శైలజ ఇంటి ముందు పూల మొక్కలకి పాదులు చేస్తూ ఎండిన ఆకుల్ని కట్ చేస్తూ నీట్‌గా తయారుచేస్తోంది. అపుడు గేటు తెరుచుకుని వచ్చాడు విక్రమ్.

శైలజ చేస్తున్న పని ఆపి తల తిప్పింది. ఎదురుగా వున్న లైబ్రరీ కుర్రాడిని చూడగానే కొంచెం చిరాకన్పించింది. లేచి ఎదురు వెళ్ళింది. అవేమీ పట్టించుకోకుండా వస్తూనే "మేడమ్ ఏనీ బుక్స్" అడిగాడు.

ఆమె లోపలకి వెళ్ళి తెచ్చి ఇచ్చింది. ఆమె వేలి కొసలు తగిలాయి విక్రమ్‌కి. అతడి నరాలు ఒక్కసారి జివ్వుమన్నాయి. ఆమెను పరిశీలనగా చూశాడు. అవును ఆరోజు స్నాన సుందరి, ఈ రోజు తన... అతడి చూపులు "ఎలాగో" వుండటంతో మనసులో విసుక్కుని పైకి ఏమీ అనలేక... "ఇంకా ఏమున్నాయి?"

విక్రమ్‌కి ఆ తీయటి గొంతు పదేపదే వినాలని వుంది. ఆమెను తాకాలని వుంది. అతడి కళ్ళు ఆమె మెడ నుండి కొంచెం క్రిందకి చూసాయి. అక్కడ రెండు గుండెల మధ్య మెరిసే తాళిబొట్టు. ఒక్క క్షణం పాటు తడబడ్డాడు. అయినా తమాయించుకుని,

"ఏమండీ!" అన్నాడు.

"ఏమిటి?" అంది.

"మీరు చాలా బావుంటారు" అన్నాడు వేరే ఏం మాట్లాడాలో తెలీక.

శైలజ ఆ కాంప్లిమెంట్ విని ఓ క్షణం విస్తుపోయింది. అయినా ఆ మాట పట్టించుకోకుండా,

"చూడూ రెండు పుస్తకాలు తెచ్చి పెట్టు" అని లోపలికి వెళ్ళిపోయింది.

విక్రమ్ గబగబా బైటికి వచ్చి బుక్స్ నోటు చేసుకుని వేరే బుక్స్ తీసుకుని వెళ్ళాడు. హాల్లో టీపాయ్ మీద అస్తవ్యస్తంగా వున్న పుస్తకాలని, మ్యాగజైన్స్‌ని సర్దుతోంది.

ఆమె వొంగి సర్దుతున్న తీరు, పొడుగ్గా వున్న జడ ముందు పడింది. మెడలో వున్న తాళి బొట్టు, మరో గొలుసు కదులుతున్నాయి. అంతకు మించి సైడ్ నుంచి మంచి ప్రపోర్షనేట్‌గా ఆంగిల్‌లో వున్న ఆ గుండెలు మరింత ఉత్తేజం, ఉద్రేకం కలిగించే విధంగా వున్నాయి.

"ఏమండీ" అని పిలిచాడు.

ఆమె తల ఎత్తి "ఏమిటీ బుక్స్ అక్కడ పెట్టి వెళ్ళక ఏం చేస్తున్నావ్" కసురుకుంది.

తనని నిశితంగా పరిశీలిస్తున్నాడని తెలిసాక పమిటని సరిగా కప్పుకుని అక్కడ నుండి కదలబోయింది. విక్రమ్ రెండడుగులు ముందుకు వేసి హఠాత్తుగా ఆమె చేయందుకున్నాడు. ఈ విపరీత పరిణామానికి ఆశ్చర్యపడి అతడి బలమైన చేతిలో వున్న తన చేయి విడిపించుకోబోయి, విఫలమై భర్తని పిలవాలని నోరు తెరవబోయింది శైలజ.

ఈలోగా "శైలూ... శైలజా" శ్రీకాంత్ వచ్చాడు.

విక్రమ్ చప్పున చేయి వదలి "నమస్తే సార్! మేడమ్ లైబ్రరీ మెంబర్ కదా బుక్స్ తెచ్చాను" అన్నాడు.

శ్రీకాంత్ నవ్వి "సరే! శైలజా కాఫీ పెట్టు" అని రిలాక్స్‌గా కుర్చీలో కూర్చున్నాడు.

శైలజ నిట్టూర్చి విక్రమ్‌ని తినేసేలా చూసి వెళ్ళిపోయింది.

విక్రమ్ ఆలోచిస్తూ నడుస్తున్నాడు. కొంతమందిపై ఏర్పరచుకున్న ఏ రకమైన అభిప్రాయమైనా ప్రకటించకూడదు. ఓ క్షణం గడిస్తే తానెంత తప్పు చేసేవాడు. ఎంత అభాసుపాలయ్యేవాడు. లేదా దొరికి ఎంత శిక్ష అనుభవించేవాడు. మనసులో ఎంత ఆవేశం వున్నా అది కార్యరూపం దాలిస్తే ఎంతటి తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి.

తన ఆవేశానికి తానే నొచ్చుకుని మొబైల్ వ్యాన్ నడిపించుకుంటూ వెళ్ళాడు.

## సింగర్ శ్రీదేవి



తన డైలాగులు డబ్బింగ్ చెప్పించుకునే స్థితి నుండి తన డైలాగులు తను చెప్పడమే కాక, తన పాటలు తనే పాడుకుంటున్న దశకు చేరింది శ్రీదేవి. యాష్ చోప్రా చిత్రం 'చాందిని'లో శ్రీదేవి పాడిన పాట ఇప్పటికే రికార్డింగ్ చేసారు.